రాత్రి కరెంటుకు రైతు బలి

- అర్ధరాత్రి పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లగా పాముకాటు
- ప్రభుత్వమే బాధ్యత వహించాలని కుటుంబ సభ్యుల డిమాండ్

మద్దిరాల, మార్చి 7: పొట్టదశలో ఉన్న పంటకు నీళ్లు పెట్టి కాపాడుకునేందుకు అర్ధరాత్రి బావి వద్దకు వెళ్లిన ఓ రైతు పాముకాటుతో ప్రాణాలు కోల్పోయాడు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం చిననెమిలకు చెందిన రావుల లింగయ్య (56) తనకున్న రెండెకరాల్లో వరి వేశాడు. ప్రభుత్వం వార బందీ ద్వారా ఇస్తున్న కాళేశ్వరం నీళ్లు మొదటి భూములకే సరిపోతున్నది. చివరి ఆయకట్టైన చిననెమిలలోని పంటలకు ఈ వారం నీళ్లు రాలేదు. కాళేశ్వరం నీళ్లు రాక, తన బావిలో నీళ్లు ఊరకపోవడంతో పొట్టదశలో ఉన్న పంటను కాపాడుకోవాలని లింగయ్య నిర్ణయించుకున్నాడు. రాత్రి 11.30 గంటలకు త్రీఫేజ్ కరెంట్ వస్తుండడంతో బుధవారం రాత్రి పొలానికి వెళ్లిన లింగయ్య పాముకు కాటుకు గురై అక్కడికక్కడే చనిపోయాడు. గురువారం ఉదయం పొలానికి వెళ్లిన రైతులు అక్కడ అచేతనంగా పడి ఉన్న లింగయ్యను చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే వారు సూర్యాపేట దవాఖానకు తరలించగా లింగయ్య అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. ఆయన మరణానికి అర్ధరాత్రి కరెంటు ఇవ్వడమే కారణమని, లింగయ్య మృతికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

లింగయ్య (ఫైల్)

విద్యుత్తు షాక్‌తో యువ రైతు మృతి

జనగామ రూరల్, మార్చి 7: విద్యుత్తు షాక్‌తో యువ రైతు మృతి చెందిన ఘటన జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకున్నది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కారె రవి (29) పొలానికి నీరు పెట్టడానికి ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రవి విగతజీవిగా పడి ఉండగా, గమనించిన కొందరు రైతులు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకుని చూడగా స్టార్టర్ సమీపంలో 20 మీటర్ల దూరంలో పడి మృతి చెంది ఉన్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా రవి మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రవి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తిరుపతి తెలిపారు.

కారె రవి(ఫైల్)

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను నిలదీసిన అభ్యర్థులు

- గ్రూప్స్‌లో పోస్టులు పెంచాలని డిమాండ్

చిక్కడపల్లి, మార్చి 7 : వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను నిలదీశారు. గురువారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని సెంట్రల్ లైబ్రరీకి ఆయన రాగా, అభ్యర్థులు ప్రశ్నల వర్షం కురిపించారు. గ్రూప్స్‌లో పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లలోని ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి.. మీరే ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం ఏమిటని నిలదీశారు.

PRATHIBHA INNOWIS IAS
TSPSC GROUP-1
FREE COACHING EWS, SC, ST STUDENTS
EXCLUSIVE PRELIMS BATCH E/M
STARTS ON 11.03.2024 @ 10 AM
INTER + CLAT /IPM / CUET
DEGREE + IAS (COURSES OFFERED)
PRATHIBHA DEGREE & P.G.COLLEGES
KUKATPALLY, HYD | ph: 7374837937

SRI VENKATESHWARA COLLEGE OF PHARMACY
Approved by PCI & Affiliated to Osmania University
86, Hi-Tech City Road, Madhapur, Hyderabad, TS-81, Ph: 8374320777
STAFF RECRUITMENT

POSITION	QUALIFICATION
Associate Professors	M.Pharm/Ph.D with relevant experience, Pharmaceutics, Pharm, Analysis, Pharmacy, Practice, Pharmacology & Pharm.D
Assistant Professors	

Non Teaching Staff: Lab Assistant, Office Assistant.
Applications along with Bio-Data & copies of all certificates should reach the office on or before 18-03-2024.
svcpmadhapur@gmail.com/ princisvcp@gmail.com

కాంగ్రెస్ ప్రభుత్వం రైతును ముంచింది

- కరెంటు, నీటి సరఫరాలో నిర్లక్ష్యం
- రైతుబంధు, రుణమాఫీపై స్పష్టతేదీ
- సర్కారుపై పెరుగుతున్న వ్యతిరేకత
- మీడియాతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

గురువారం హనుమకొండలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్, మార్చి 7 (నమస్తేతెలంగాణ ప్రతినిధి): అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. రైతులకు సాగు, తాగునీరు, కరెంటు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. గురువారం హనుమకొండలోని తన నివాసంలో కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వందరోజులు కావస్తున్నా పూర్తి స్థాయిలో హామీలను నెరవేర్చలేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలను, రైతులను మోసం చేసిందని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే రైతుబంధు, సాగునీరు, కరెంటు అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని భద్రాచలం రాముని సన్నిధిలో ప్రారంభిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం.. ఇండ్ల ముసుగులో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతున్నదని విమర్శించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం.. అందుకు బడ్జెట్‌లో రూ.7,740 కోట్లు మాత్రమే కేటాయించిందని, వాటి నిర్మాణం పూర్తి కావాలంటే రూ.25 వేల కోట్లు కావాలని కడియం పేర్కొన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులున్నవారు 90 లక్షల మంది ఉంటే నిబంధనల పేరుతో 29 లక్షల మందికే రూ.500 గ్యాస్ పథకం అమలు చేస్తున్నారని చెప్పారు.

చంద్రబాబు పెంపుడు బిడ్డవు

మొదటిపేజీ తరువాయి...

కోర్టులను కోరారు. రాజ్యాంగబద్ధ ప్రమాణం చేసి నేరపూరిత భాష మాట్లాడటం విధ్వంసం, అరాచకత్వం, ఉగవాదాన్ని ప్రోత్సహించేలా ఉన్నదని విమర్శించారు. రాజకీయ పరిశీలకులు, మేధావులు అసహ్యించుకునేలా రేవంత్ మాటలు ఉన్నాయని అన్నారు. రేవంత్‌ది ఉన్మాద భాష అని చెప్పారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించినందుకు పాలమూరు జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ పదేపదే పాలమూరు బిడ్డనన్న ఐడెంటిటీ కోసం తాపత్రయపడుతున్నారని, అసలు పాలమూరు వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలపై రేవంత్‌కు ఉన్న ఆర్తి ఏమిటి? అని ప్రశ్నించారు. పాలమూరు మీద ప్రేమ ఉంటే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మోదీ సభలో జాతీయహోదా కావాలని ఎందుకు అడగలేదని నిలదీశారు. పాలమూరుపై ప్రేమ ఉంటే ఉద్యమంలోనే కలిసి వచ్చేవారని తెలిపారు. కేసీఆర్‌ను మరిపించాలంటే మరింత మంచిపనులు చేయాలని హితవు చెప్పారు. కేసీఆర్‌పై ఇష్టారీతిన మాట్లాడుతున్న రేవంత్ మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా హుందాగా మాట్లాడాలని, లేకపోతే జరగబోయే పరిణామాలకు వారిదే బాధ్యత అని హెచ్చరించారు. ఇక, కాంగెస్ ప్రభుత్వానికి ప్రణాళిక, ముందుచూపు లేవని విమర్శించారు. రాహుల్‌గాంధీ బీజేపీకి వ్యతిరేకంగా దేశమంతా తిరుగుతుంటే, రేవంత్‌రెడ్డి మాత్రం మోదీని మెచ్చుకుంటున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలంగాణ మేలు కోసం తాము కూడా కేంద్రంతో సఖ్యతతోనే ఉన్నామని, కానీ, కేంద్రం నుంచే సహకారం అందలేదని స్పష్టం చేశారు.

మీడియాతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ తదితరులు

పాలమూరుకు క్షమాపణ చెప్పు

కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పచెప్పినందుకు పాలమూరు ప్రజలకు రేవంత్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి శత్రువు కేసీఆరే అని తెలిపారు. నెహ్రూ, ఆయన కుటుంబాన్ని బీజేపీ తిడితే కాంగ్రెస్ నేతలు కండ్లు అప్పగించి చూశారని వెల్లడించారు. రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలను ఖండించింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆదే కేసీఆర్ గొప్పతనమని స్పష్టం చేశారు.

పాలమూరు-రంగారెడ్డికి మోసం చేసిందే బీజేపీ

- మోదీ ఇచ్చిన మాటనే నిలబెట్టుకోలేదు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వకుండా మోసం చేసింది బీజేపీ యేనని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. 2014 ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టుకు జాతీయహోదా ఇస్తామని హామీ ఇచ్చిన మోదీ ఇప్పటికీ నెరవేర్చలేదని విమర్శించారు. గురువారం ఆయన సచివాలయం మీడియా హాల్‌లో మీడియాతో మాట్లాడారు. బీజేపీతో తెలంగాణకు నయాపైసా ఫాయిదా లేదనే ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరానన్నారు. పాలమూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు డీకే అరుణ, జితేందర్‌రెడ్డికి జాతీయహోదా గురించి అడిగే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రకటించిన ఎంపీ అభ్యర్థులను చూస్తే బీఆర్ఎస్‌తో కుదిరిన ఒప్పందానికి అద్దం పడుతున్నదని ఆరోపించారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌ది రహస్య ఒప్పందం

- రాజ్యాంగాన్ని మార్చేందుకు ఇరుపార్టీల కుట్ర
- బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు చరిత్రాత్మక నిర్ణయం
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

మీడియాతో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్

కొల్లాపూర్, మార్చి 7: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రహస్య ఒప్పందం కుదుర్చుకొని రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కొంత నిరాశకు గురైన మాట వాస్తవమేనని తెలిపారు. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు చరిత్రాత్మక నిర్ణయమన్నారు. నరేంద్రమోదీ బడేభాయి.. రేవంత్‌రెడ్డి చోటాభాయిలా ఒప్పందం కుదుర్చుకున్నారని దుయ్యబట్టారు. ప్రధాని ఇచ్చిన ఎజెండానే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్నదని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. మతపరమైన స్వేచ్ఛ కూడా ప్రమాదంలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వంలో రాజధానికి కూతవేటు దూరంలో జనవాడలో ప్రార్థనా మందిరంపై దాడి జరగడం హేయమైన చర్య అని అభివర్ణించారు. తెలంగాణలో బీసీ కులగణన కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. దేశంలో బీసీ గణన చేయబోమని మోదీ ఓపెన్‌గా చెప్తున్నారని గుర్తుచేశారు. బీసీలను అణిచివేయడం రామరాజ్యమా? అని ప్రశ్నించారు. కేంద్రంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ బీసీలకు 10 శాతం ఉద్యోగాలు లేవని, తెలంగాణలో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని నిలదీశారు. బీఎస్పీ, బీఆర్ఎస్ ఓ లక్ష్యం కోసం పొత్తు పెట్టుకున్నాయని వివరించారు.

కొండా సురేఖ ఇంటిని ముట్టడిస్తాం

- ఆర్ఎస్ ప్రవీణ్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు
- టీఎస్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

ముషీరాబాద్, మార్చి 7: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రౌడీ అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆమె ఇంటిని ముట్టడిస్తామని టీఎస్ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హెచ్చరించారు. గురువారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో పొత్తులు సహజమని, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్ అధినేతను కలిస్తే తట్టుకోలేక మంత్రి కొండా సురేఖ స్థాయిని మరిచి మాట్లాడటం శోచనీయ విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై రాళ్ల దాడికి పాల్పడి, కాల్పులు జరిపించిన ఆమె కుటుంబ రౌడీయిజం ప్రజలందరికీ తెలుసునని మండిపడ్డారు. సమైక్య పాలకుల ఊడిగం చేసిన సురేఖకు మంత్రిగా కొనసాగే నైతిక హక్కులేదని తెలిపారు. అత్యున్నత ఉద్యోగాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చిన ఆర్ఎస్ పీని పూటకో పార్టీ మారే సురేఖ విమర్శించడం సిగ్గుచేటని తెలిపారు.

Sri Chaitanya School
Techno Curriculum
The right mentor for IIT (JEE), Medical, Olympiad & all other Competitive exams
TELANGANA
UNLOCK YOUR POTENTIAL
JOIN THE EDUCATIONAL LEADER
Recognition, Name and ATTRACTIVE PACKAGE!
Invites Experienced Teachers to train the next generation students with the latest methodologies in STATE / CBSE orientations.
PRINCIPALS
P.G With B.Ed., must have 5-10 years exp.
VICE PRINCIPALS
P.G With B.Ed., must have 2-3 years exp.
PRIMARY INCHARGES
P.G / Graduates with B.Ed., min. 3 years exp.
PRE-PRIMARY INCHARGES
P.G / Graduates with B.Ed./PPTTC, min. 2 years exp.
Teachers for Pre-Primary, Primary & High School
PG/Graduate/B.Ed, with at least 2 years experience in teaching Maths, Physics, Chemistry, Biology, Botany, Zoology, Gen. Science, Social, Hindi, English, Sanskrit, Telugu, Computers, Reasoning, Calligraphy (Handwriting)
Teachers for PET, Dance, Music, Karate, Yoga, Arts & Crafts, DTP Operators, Receptionists, Board Incharges with min. 2 yrs exp.
Accountants : B.Com, M.Com, MBA (Freshers/Experienced)
Store Incharges : UG/PG (Freshers/Experienced)
Walk In 09, 10 of March 2024
for an Interview with Original Certificates
between 9.00 am - 5.00 pm at the centers mentioned below
(or) mail your resume within a week to :
recruitment@srichaitanyaschool.net
HYDERABAD CITY CENTERS
Suncity : H.No:1-2/1, Shanthi Nagar Colony, Opp: Kasturba Gandhi National Memorial Trust, Hydershakote, Suncity. Ph: 9000905208, 9000947700. SR Nagar : D. No: 7-1-621/280 & 281, 254 & 255 - 3RT, Above SBI Bank, S.R. Nagar. Ph: 8008904121, 8978889647. Shamshabad: D.No.20-170/A, Adarsh Nagar, Rallaguda Road, Shamshabad. Ph: 9000915551, 9000942111. Dilsuknagar: H.NO. 3-10/A, Hanuman Nagar, Beside Saptagiri Hospital, Opp. Lane to Metro Pillar No A-1555, Ph: 8008904850, 8008904851. Khalsa: 24/1&25/Part, Ward No .4, Block No.3, Hayathnagar, Khalsa, Ph: 9100918695, 9100918743. LB Nagar : H.No.3-11-461/Apart, Road No. 2, Shiva Ganga Colony, Mansoorabad, L B Nagar. Ph: 9000917555, 9000904421. Adibatla: Near Tata Aero Space, TCS Road, Adibatla. Ph: 8008904856, 7702203442, 8008904858. Kompally-4: SyNo:85, Beside S.N.R Garden, Sai Nagar, Kompally. Ph: 9000934141, 8978145584. Medchal: Plot No.36,37,64 Opp Seven Temples Uma Nagar Beside Bus Depot, Medchal. Ph: 8008575171, 8008575169. Toopran: Sy No.455 Allapur Road, Toopran, Ph: 9000925656, 9000976546. Kukatpally: Plot No:6, Near Kukatpally Metro Station, beside post office, Balaji Nagar, Kukatpally. Ph: 9000925544, 9000944399. Serilingampally: Plot No:20, 21, Ajay Function Hall, Huda Trade Center, Beside Nallagandla Flyover, Serilingampally. Ph: 9000962518, 9000903675. SP Nagar DS: Plot No-3&4. Near IBP Petrol Bunk, Sardar Patel Nagar, Opp: Nizampet Crossroads, Ph: 8008904833, 8008900190. Sangareddy: APHB Colony, Opp: New Collectorate, Sangareddy, Ph: 9912494566, 8978778456. Eastmaredpally: D.No.10-3-18/4, Opp: Oriental Bank Of Baroda, East Maredpally. Ph: 7702789709, 9989765988. Ecil 4: P.No: A/10, Electronic Complex, Kushaiguda, Ecil 'X' Road. Ph: 8008904846, 9000979888. Mehdipatnam: Plot No:3, Santosh Nagar Colony, St.Ann's Women's college Road, Opp. Ratnadeep Super Market, Mehdipatnam. Ph: 8008575165, 8008575142. Lal Darwaj: 18-2-42/4/3, Union Bank Lane, Shamsheergunj. Ph: 7702789710, 7702203464. Nallakunta: H.No.:1-9-1104 to 1112, Opp Lane to Durgabai Deshmukh Hospital, Vidya Nagar, Adikmet. Ph: 8008900193, 9000633604, 8008575139. Nacharam: Plot No 45&46, Mallapur Main Road, Beside Telephone Exchange, Durga Nagar, Nacharam, Ph: 9000955755, 9000933971. Ramanthapur: D.No.1-7-34/7&4/NR, Opp. Christ The King Church, Beside SVM Grand Hotel, Ramanthapur, Habsiguda, Uppal, Ph: 8978579539, 9000933947, 9916501930. Talent RS: Sai Mourya towers, Near Sana College, Kodad, (Post&MD) Suryapet. Ph: 8008904875, 9000097677, 8008904872.
Infinity Learn

వేతన బకాయిలు చెల్లించాలి

- మూడు నెలలుగా పస్తులుంటున్నాం
- సీఎం భద్రాచలం పర్యటనను అడ్డుకుంటాం
- రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌హెచ్ఎం కార్మికుల ధర్నా

కోఠిలోని ఎన్‌హెచ్ఎం డైరెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు

హైదరాబాద్/సుల్తాన్‌బజార్/వరంగల్/కొత్తగూడెం అర్బన్/ఆసిఫాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): మూడు నెలలుగా వేతనాలు అందక ఒక పూట తింటే మరో పూట పస్తులు ఉండాల్సి వస్తున్నదని నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులు, కార్మికులు గోడు వెల్లబోసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రవ్యాప్తంగా డీఎంహెచ్‌వో కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ కలెక్టరేట్ల ఎదుట నిరసన కొనసాగింది. ఈ నెల 11న భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. కోఠిలోని ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే జీతాలు చెల్లించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కేంద్రం నుంచి నిధులు రాగానే జీతాలు చెల్లిస్తామని ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నాయకులు రామస్వామి, జైపాల్‌రెడ్డి, సెకండ్ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర కోశాధికారి పద్మ, తెలంగాణ ప్రభుత్వ పల్లె దవాఖాన వైద్యుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

సర్కార్‌పై నేత కార్మికుల కన్నెర్ర

- తంగళ్లపల్లిలో ప్రధాన రహదారిపై ఆందోళన

సిరిసిల్ల రూరల్, మార్చి 7: సిరిసిల్ల నేత కార్మికులు, అనుబంధ రంగ కార్మికులు సర్కార్‌పై కన్నెర్రజేశారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై సీఐటీయూ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ప్లకార్డులను ప్రదర్శించి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో పడిందని, కార్మికులు పనిలేక ఆకలితో పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి, బతుకమ్మ చీరలు, ప్రభుత్వ ఆర్డర్లు కేటాయించి అందరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.